POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
50
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

14 డిసెంబర్ 2017, 25 రబిఉల్ అవ్వల్ 1439 హి.ఖ, 14 ఫతహ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

చూడండి! మానవ మేథస్సుకు కూడ చిక్కని రహస్య సందేశమిది. దేవుడు తప్ప మరెవ్వరు ఈ విషయాన్ని తెల్పుటకు శక్తి లేదు. ఈ భవిష్యవాణికి ఇరువైపుల నా తిరస్కులే గలరు. అనగా ఒకవైపు ఇద్దరు ఆర్యులు, వారి ఇరువురికి ఈ భవిష్యవాణిని వినిపించానని నేను ఇప్పుడే తెలియపరిచాను. రెండవ వైపు మున్షి ఇలాహి భక్ష్ అకౌంటెంట్ ఉన్నాడు. ప్రస్థుతం ఇతడు లాహోర్‌లో ఉంటున్నాడు.పైగా ఇతడు నన్ను తిరస్కరిస్తూ అసాయే మూసా అనే పుస్తకాన్ని కూడ వ్రాసాడు.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

98 వ నిదర్శనము: మద్రాస్ ప్రాంతీయులు, వ్యాపారస్థులు సేట్ అబ్దుర్రహ్మాన్ గారు, విధేయుతలో ప్రథమ స్థానములో ఉన్నవారు, ఖాదియాన్‌కు కొన్ని సంవత్సరముల క్రితం వచ్చిరి. వారి వ్యాపార విషయంలో ఏవో సమస్యలు, బేధా భిప్రాయాలు ఏర్పడినవి. వారు దుఆ చేయమని ప్రాథేయపడిరి. అప్పుడు వారిని గూర్చి ఈ క్రింద పేర్కొన్న దైవవాణి అందినది. “ **అతడు సర్వ శక్తివంతుడు, ఆధిక్యం గలవాడు, చెడిపోయిన పనులను చక్కబెట్టును, చక్కగనున్న పనులను చెడగొట్టును . అందులో గల ఆంతర్యమును ఎవరు కనుగొనలేరు.** ” ఈ దైవవాణి పదాల అర్థమేమనగా, అల్లాహ్ తాలా ఇప్పుడు ఉన్న సమస్యలను దూరం చేయును, కాని మరల కొన్ని సంవత్సరాల తరువాత సవ్యముగా కొనసాగుచున్న వ్యాపారములో సమస్యలను సృష్టించును. కావున ఈ దైవవాణిని సేట్ గారికి ఖాదియాన్‌లోనే వినిపించడం జరిగింది. కొన్ని రోజులు గడిచిన పిమ్మట అల్లాహ్ తాలా వారి వ్యాపారాన్ని అభివృద్ధి ప్రథములోకి తీసుకవచ్చెను. ఊహించని దారుల నుండి సహకారములు అందడం వలన ఆర్థిక విజయాన్ని పొందడం జరిగింది. కాని ఆ తరువాత కొన్ని సంవత్సరాలకే ఆ వ్యాపారం సమస్యల వలయంలో చిక్కుకుంది.

99వ నిదర్శనము: ఒకరోజు నమాజ్ ఫజర్ తరువాత ఈ దైవవాణి అందింది. “ **నేడు హాజి అర్బాబ్ ముహమ్మద్ లష్కర్ ఖాన్ సమీప బంధువు నుండి రూపాయలు వచ్చును.**” కావున నేను ఈ దైవవాణిని ఖాదియాన్ నివాసులైన ఇద్దరు అర్యులకు ఒక షరంపత్, మరొకరు మలావమల్ కు ఉదయం వేళ అనగా పోస్ట్ రావాడానికి చాలా సమయం ముందు ఈ భవిష్యవాణిని వినిపించాను. కాని ఆ ఇద్దరు ఆర్యులు ధార్మిక వ్యతిరేకత వలన ఈ విషయంలో మొండి వైఖరిని ప్రదర్శిస్తూ, మాలో ఒకరు స్వయముగా తంతితపాల కార్యాలయమునకు వెళ్ళి రూపాయలను గూర్చి తెలుసుకున్నాకే నమ్ముతామని తేల్చి చెప్పిరి. అదృష్టవశాత్తు పోస్ట్ మేనేజర్ కూడ హైందవుడే. కావున నేను వారికి అనుమతి ఇవ్వడంతో వారిలో ఒకరు మలావమల్ అనే ఆర్యవ్యక్తి పోస్ట్ రావడానికి చాలా సమయం ముందు పోస్ట్ ఆఫీస్ వద్దకు ఆ వెళ్ళి ఒక సందేశమును తెచ్చెను. ఆ సందేశంలో సర్వర్ ఖాన్ ఇన్ని రూపాయాలు పంపినాడు అనే సమాచారం గలదు. ఈ సందేశం వచ్చిన తరువాత ఈ సర్వర్ ఖాన్ ఎవరు? ఇతడు వాస్తవానికి ముహమ్మద్ లష్కర్ ఖాన్ గారి సమీప బంధువేనా? కాదా? అని వారు ఒక క్రొత్త సమస్యను సృష్టించారు. ఈ విషయంను గూర్చి పూర్తిగా తెలుసుకునే హక్కు ఆర్యులకు ఉన్నది. అప్పుడు హోతి మర్దాన్ అనే ప్రాంతంలో గల మున్షి ఇలాహి భక్ష్ గారు, **అసాయే మూసా** అనే పుస్తక రచయిత, అప్పటికి నన్ను తిరస్కరించనందున సర్వర్ ఖాన్‌కు ముహమ్మద్ లష్కర్ ఖాన్‌కు ఏదైన బంధుత్వం ఉన్నదా? లేదా? తెలుసుకొని ఇక్కడ నెలకొన్న సమస్యను దూరం చేయమని ఒక లేఖ వ్రాయడం జరిగింది. అందుకు కొన్ని రోజుల తరువాత హోతి మర్దాన్ లో గల మున్షి ఇలాహి భక్ష్ గారి నుండి **సర్వర్ ఖాన్ వాస్తవానికి అర్బాబ్ ముహమ్మద్ లష్కర్ ఖాన్ గారి కుమారుడు** అని సమాధానం వచ్చినది. అప్పుడు ఆ ఇరువురు ఆర్యులు మౌనం వహించిరి. చూడండి, మానవ మేథస్సుకు కూడ చిక్కని రహస్య సందేశమిది. దేవుడు తప్ప మరెవ్వరు ఈ విషయాన్ని తెల్పుటకు శక్తి లేదు. ఈ భవిష్యవాణికి ఇరువైపుల నా తిరస్కులే గలరు. అనగా ఒకవైపు ఇద్దరు ఆర్యులు, వారి ఇరువురికి ఈ భవిష్యవాణిని వినిపించానని నేను ఇప్పుడే తెలియపరిచాను. వారిలో ఒకరు ఆ సందేశమును తీసుకవచ్చుటకు స్వయముగా పోస్ట్ ఆఫీస్‌కు కూడ వెళ్ళెను. రెండవ వైపు మున్షి ఇలాహి భక్ష్ అకౌంటెంట్ ఉన్నాడు. ప్రస్థుతం ఇతడు లాహోర్‌లో ఉంటున్నాడు. పైగా ఇతడు నన్ను తిరస్కరిస్తూ **అసాయే మూసా** అనే పుస్తకాన్ని కూడ వ్రాసాడు. ఆ పుస్తకంలో అతడు నా గుర్చి తనకు ఇష్టము వచ్చిన విధముగా వ్రాసాడు. ఈ భవిష్యవాణి సత్యత విషయంలో ఈ ఇరువైపుల వారితో కేవలం మాట వరసగా గాకుండా ప్రమాణ పూర్తిగా సాక్ష్యమును తీసుకోవలెనని నేను సూచిస్తున్నాను. ఎందుకనగా మలావమల్ మరియు షరంపత్ అనే ఇరువురు ఆర్యులు నాపై గల ద్వేషంతో, నా వ్యతిరేకతలో ఒక ప్రకటణను కూడ ప్రచురించారు. అంతేగాకుండా ఈ మున్షి ఇలాహి భక్ష్ కూడ నా వ్యతిరేకతలో అసాయే మూసా అనే పుస్తకమును వ్రాసి అనేకులకు నమ్మక ద్రోహం చేసెను. అందుకే తప్పకుండా ప్రమాణ పూర్తిగా సాక్ష్యమును తీసుకోవాలి. ఈ భవిష్యవాణి మరి కొందరికి కూడ తెలుసు. ఈ విషయంలో వాస్తవము తెలుసుకొనుటకు మున్షి గారికి లేఖ వ్రాసినట్లు, అందుకు పైన పేర్కొన్న సమాధానం వచ్చినట్లు కూడ వారికి తెలుసు. అందుకోసమే ఆ ఇరువురు ఆర్యులు ఈ భవిష్యవాణిని తిరస్కరించలేరు. మున్షి ఇలాహి భక్ష్ కూడ లేఖ వ్రాయలేదని అబద్దం ఆడలేదు. ఒకవేళ వారు తిరస్కరించిన కూడ సర్వర్ ఖాన్‌కు అర్బాబ్ ముహమ్మద్ లష్కర్ ఖాన్‌తో బంధుత్వం ఉన్నదా? లేదా? అనే సమస్యను నేడు కూడ పరిష్కరించు కోవచ్చును.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 260)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## కెనడా పర్యటన సందర్భములో గ్లోబల్ టెలివిజన్ చానల్ ప్రతినిధి ఇంటర్వ్యూకు సమాధానం ఇస్తూ హుజూర్ అన్వర్ గారు 6/10/2016

జర్నలిస్ట్: నిరుద్యోగులకు ఆర్థిక సహాయంను అందించడమే కాకుండా, ఇస్లాం బోధనలలో జీహాద్‌ను ప్రేరేపించు బోధనలు ఉన్నట్లు కొందరు వాగ్దానము చేయుచున్నారు. అందువలనే హింసావాదులు పెరుగుచున్నారని మీరు భావిస్తున్నారా?.

హుజూర్: 2008 నాటి ఆర్థిక సంక్షోభం తరువాతనే ఈ హింసావాదము అధికమైనది. అంతేగాకా నేను ముందుగానే తెల్పినట్లు కొన్ని ముస్లిం దేశాలు సమన్యాయమును అనుసరించలేదు. ఆ అన్యాయము వలనే మీ హక్కులు హరించివేస్తున్నారని కొందరు కావాలనే ప్రజలను ప్రభుత్వాలకు వ్యతిరేకముగా రెచ్చగొట్టారు. వాస్తవానికి ముందు నుండే ఆవేశంతో, బాధతో ఉన్న ప్రజలను హింసావాదులు చిత్రించాలనే పన్నాగం తోనే కొన్ని సంఘాలు ప్రయత్నాలు కొనసాగించాయి. ఆ ప్రయత్నాలను కేవలం ముస్లిం దేశాలలోనే గాకుండా యూరప్, అమెరికా వంటి దేశాలలో కూడ కొనసాగించారు. ఫలితముగా పరిస్థితులు ఎంత దుర్భర్లంగా మారినవనగా బాధతో, ఆవేశంతో, అశాంతితో, నిరాశతో ఉన్న వారందరు జీహాద్ చేయాలని నిశ్చయించు కున్నారు. ఈ వ్యవహారము లన్నింటికి వ్రాత పూర్వక ఆధారములు గలవు. ఫ్రాన్స్‌కు చెందిన ఒక పాత్రికేయుడు నాకు ఇలా తెల్పినాడు. నేను కొన్ని ఉగ్ర సంస్థలకు చెందిన వారిని లేదా ఐ.ఎస్.ఐ.ఎస్ కు సహకరిస్తున్న వారిని, మీరు ప్రజలను ఇంత క్రూరముగా చిత్రహింసలకు గురి చేయుచున్నారు, ఇలా చేయమని పవిత్ర ఖురాన్‌లో ఎక్కడ లేదు కదా!. ఇది పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలకు విరుద్ధమైనది కదా అని నేను ప్రశ్నించగా, వారిలో అధికులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనల గూర్చి, ఇస్లాం ధర్మ శాసనము గూర్చి మాకు అంతగా ఏమి తెలియదు. మా పై అధికారి మాకు ఏ విధమైన ఆదేశములు ఇచ్చునో అనగా ప్రజల తలలు నరుకుము, లేదా క్రూరముగా హింసించుము మొ॥నవి వాటినే మేము అనుసరించెదము అని వారు సమాధానం ఇచ్చిరి. మరల ఆ ఫ్రాన్స్ పాత్రికేయుడు వారిలో అధికులకు ఇస్లాం అంటే ఏమిటో తెలియదు. వారు ఎంతో ఆక్రోశం గల వారు. వారి అధికారులు, ఉగ్రవాద చర్యలకు పాల్పడేవారు, దేశ ద్రోహం తలపెట్టు వారందరు తమ తమ స్వార్థముల కోసం ప్రయత్నాలు కొనసాగి స్తున్నారని కూడ తెల్పిరి. అంతేగాకా ఇస్లాం బలవంతపు మరణాలకు అనుమతి లేదు కదా?. మరి మీరు ఎందుకు మానవ బాంబులు ధరించి బలవంతపు మరణాలకు పాల్పడు చున్నారని ప్రశ్నించగా అనుమతి లేకుండ వచ్చును. కాని మాకు అవన్నియు ఏమి తెలియదు. మా పై అధికారుల ఆజ్ఞను మేము పాటిస్తుంటామని సమాధానం ఇచ్చినట్లు, వారిలో కొద్ది మందికే ఇస్లాంను గూర్చి కొంత విజ్ఞానం గలదని, ఇలాంటి చర్యలకు అనుమతి లేదని మాకు తెలుసు కాని ఎవరైన ఈ చర్యలకు పాల్పడినచో మేము వారిని అడ్డుకోము. మా విషయంలో మాత్రం ఇకపై మేము ఇలాంటి చర్యలకు పాల్పడమని సమాధానం ఇచ్చినట్లు ఆ పాత్రికేయుడు నాకు తెలిపెను.

హుజూర్ గారిట్లు తెల్పిరి: ఈ విషయంలో వారు అయోమయంలో పడినట్లు మీరు గ్రహించవచ్చును. ఒకటి ఒకటి రెండని కూడ స్పష్టముగా అనలేరు. ఇది వారి అయోమయ పరిస్థితి.

హుజూర్ గారిట్లు తెల్పిరి: పాశ్చాత్య దేశాలు కూడ ఈ విషయంలో అగ్నికి ఆజ్యం పోషినట్లుగానే వ్యవహరిస్తున్నాయి. ఎందుకనగా వారికి ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని అందిస్తున్నాయి.

జర్నలిస్ట్: పాశ్చాత్య దేశాలు ఉగ్రవాదులు ఆయుధాలు కొనుగోలు చేయుటకు సహకరిస్తున్నాయని మీరు భావిస్తున్నారా?.

హుజూర్: అగ్ర రాజ్యాలు ఎన్నో ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఎన్నో దేశాలు హింసా వాదులకు సహకరిస్తున్నాయి. ఐ.ఎస్. ఐ.ఎస్ నేటి వరకు ఏ విధముగా ఉన్నదో మీరు ఆలోచించుకోవచ్చును. పెట్రోల్ అమ్మకాలు జరిపి కొన్ని కోట్ల డాలర్లను జమా చేసుకొంటుంది. వారి బ్యాంక్‌ల ద్వారానే ఆర్థిక లావా దేవీలు కొనసాగుచున్నాయి. ఒకవేళ మీరు రష్యా, ఇరాన్ వంటి దేశాలపై ఆంక్షలు విధించినచో వారి ఆర్థిక వ్యవస్థ మొత్తము చిన్నాభిన్న మవుతుంది. మరి అగ్ర రాజ్యాలు ఈ ఉగ్ర వాద సంస్థలపై ఎందుకు ఆంక్షలు విధించడం లేదు?. ఎందుకు ఈ సమస్యను అంతం చేయడం లేదు?.

జర్నలిస్ట్: మీకు సమయం అమూల్యమైనదని నాకు తెలుసు. కావున చివరిగా నేను మిమ్ములను ఒక క్లిష్టమైన ప్రశ్న అడుగెదను. కెనడా ప్రజలు ఇస్లాంను గూర్చి ఏ అంశంను అర్థం చేసుకోలేక పోవుచున్నారు. ఏ ఆంశమును అర్థం చేసుకున్నచో ఈ సమస్యలన్నింటికి పరిష్కారము లభించును?.

హుజూర్: మీరు ఎన్నో విధాలుగా ఈ సమస్యను అంతం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యను అంతం చేయుటకు ప్రభుత్వాలు కూడ ఎన్నో ప్రణాళికలను రూపొందించి వాటికి చట్ట భద్రత కల్పిస్తుంది. అగ్ర రాజ్యాలు కూడా దీర్ఘముగా ఆలోచిస్తున్నాయి. వారు నిజముగా దీర్ఘాలోచనలో ఉన్నందునే ఐ.ఎస్.ఐ.ఎస్ ను నియంత్రించుటకు ప్రయత్నిస్తున్నాయి లేదా ప్రయత్నించుటకు చర్యలు తీసుకొంటున్నాయి. కాని వారు ఆ ఉగ్ర సంస్థలను అంతం చేయుటకు గతంలో ప్రయత్నించినట్లుగా ప్రయత్నించడం లేదు.

మీ మరో ప్రశ్న ఏమిటనగా ఇస్లాం ఈ సమస్యను ఏవిధముగా పరిశీలించును?. అందుకు సమాధానం ఏమిటనగా, మీరు ప్రాపంచిక పరంగా చేయవలసిన ప్రయత్నాలన్ని చేసారు. మీరు చేయని ప్రయత్నం ఇస్లాం బోధనల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం అన్వేషించడం. ఆ స్వచ్ఛమైన బోధనలు స్వచ్ఛమైన ముస్లింలోనే కనిపించును. అహ్మదీయులమైన మేము స్వచ్ఛమైన ముస్లింలము. కావున మేము తెల్పునది ఏమనగా సంపూర్ణ న్యాయము ఆచరణలోకి వచ్చినప్పుడు, ప్రభుత్వాలు తమ స్వార్థాలను వీడినప్పుడు, అదే విధముగా కొన్ని అరబ్ దేశాలలో ప్రకృతి సిద్ధమైన సహజ వనరులు గలవు. వారు కూడ సమానత్వమును, న్యాయమును అనుసరించినప్పుడు ఈ సమస్యకు పూర్తి పరిష్కారము లభించును.

హుజూర్ మరల తెల్పిరి: అరబ్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను, మందు సామాగ్రిని అరబ్ దేశాలకు విక్రయించే విషయం మీకు తెలిసే ఉంటుంది. ప్రశ్న ఏమిటంటే అలా ఎందుకు?. యమన్‌కు వ్యతిరేకముగా యుద్ధాలు చేయుటకు కాదా?. కాని అగ్ర రాజ్యాలు మాత్రము మేము నిస్వార్థముగా వ్యాపారము చేసుకొనుచున్నామని, ఆయా దేశాలు వాటిని ఏ విధముగా ఉపయోగించుకున్న మాకు సంబంధము లేదు. అవి అమయాకులను అంతమొంది చడానికే ఉపయోగించినను, పేద దేశాలపై యుద్ధాలు చేయుటకు ఉపయోగించినను. ఎక్కడ ఉపయోగించినను మాకు ఎలాంటి సంబంధముల లేదని ప్రకటిస్తున్నాయి. దీని అర్థం నిస్వార్థత అనేది వారిలో లేదు. సంపూర్ణ న్యాయమును అనుసరించుము, ఒకవేళ మీకు వ్యతిరేకముగా మీరే సాక్ష్యము చెప్పుకోవలసి వచ్చినను, మీ తల్లి దండ్రులకు వ్యతిరేకముగా గాని, మీ సమీప బంధువులకు వ్యతిరేకముగా గాని వెనుకడుగు వేయరాదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధిస్తున్నది. ఒకవేళ ఈ బోధనలపై ఆచరించడం ప్రారంబి ంచినచో ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభించును. ఒకవేళ అలా ఆచరించనిచో ప్రపంచపు ఏ చట్టము కూడ ఈ సమస్యకు పరిష్కారము చూపలేదు.

**(సమాప్తం)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా ఏ ప్రామాణికములో న్యాయమును, ధర్మమును స్థాపించాలని ముసల్మానులను ఆదేశించినాడో ఆ ప్రామాణికము మరే ఇతర ధార్మిక గ్రంథాలలో మనకు కనిపించదు. కాని దుర దృష్టవశాత్తు నేడు ముసల్మానులలో గల అన్ని రంగాలలో ఒక పెద్ద వర్గం రాజకీయ నాయకులలో, ఉలమాలలో ఈ న్యాయమును, ధర్మమును పాటించడం లేదు. అదే విధముగా కుటుంబాలలో, సమాజంలో, ముస్లిం సమాజంలో, అన్ని వ్యవహారాలలో అల్లాహ్ తాలా సూచించినట్లు, ఒక విశ్వాసి పట్ల నమ్మకం ఉంచినట్లుగా న్యాయము, ధర్మమును పాటిస్తున్నట్లు మనకు ఎక్కడ కనిపించదు.

ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకుగాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము. అల్లాహ్ కు సాక్షులుగా నుండుము. ఎవరినెద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారనైనను, లేని వారైనను వారి వురి ఉత్తమ హితోషి అల్లాహ్. తుచ్ఛ కోరికలను మీరు అనుసరించుతున్నంత వరకు మీరు న్యాయసమ్మతంగా ప్రవర్తించలేరు. మీరు సత్యమును దాచి సత్య ప్రకటణకు ఆటంకము కల్గించినచో మీరు చేయుచున్నందతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకోగలడు.

కాని ఎల్లప్పడు గుర్తుంచుకోవలసిన దేమనగా, అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నీవు నడిచే ప్రతి నడవడికను అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును. అతనికి పూర్తి జ్ఞానం గలదు. అల్లాహ్ తాలాను ఎవరు మోసం చేయలేరు. ఈ ప్రపంచ ప్రయోజనాలను నీవు పొందుటకు ప్రయత్నిస్తున్నావు. ఒకవేళ దేవుని శిక్ష నుంఇ నీవు ఈ ప్రపంచములో తప్పించుకున్న పరలోకములో తప్పించుకోలేవు. మన ప్రతి పనిని గూర్చి పూర్తి అవగాహన కల్గిన అల్లాహ్ తాలా మనము చేసిన పనులన్నింటి చిట్టాను తీసుకవచ్చి మనముందు ఉంచును.

మరల తమ సమాజంలో సామరస్యతను నెలకొల్పుటకు న్యాయమును, ధర్మమును, నిజాయితిని పాటించినప్పటికి విశ్వాసులకు అల్లాహ్ తాలా ఈ విధముగా బోధించసాగెను. తమ సమాజంలో, జాతి వ్యవహారములో నుండి బయటకు వచ్చి మిక్కిలి న్యాయమును, ధర్మమమును , నిజాయితిని స్థాపించుటకు ప్రయత్నించవలెను. మీ శత్రువులతో కూడ మీరు న్యాబద్ధముగా వ్యవహరించనిచో మీరు విశ్వాస ప్రామాణికమును పూర్తి చేయువారు కాదనే విషయమును మీరు గుర్తుంచుకోగలరు. అందువలనే అల్లాహ్ తాలా సూరయే మాయిదాహ్: 9లో ఈ విధముగా తెల్పుచున్నాడు.

అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుచు మనము జీవితము గడుపువారము అగుదుము గాకా!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ హక్కులను చెల్లించు వారమగుదుము గాకా! మనము ఇతరుల కొరకు ఆదర్శముగా నిలుచువారమగుదుము గాకా!. (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 నవంబర్ 2017 (10 నభువ్వత్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰٓأَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ بِالْقِسْطِ شُهَدَآءَ لِلّٰهِ وَلَوْ عَلٰٓى أَنْفُسِكُمْ أَوِ الْوَالِدَيْنِ وَالْأَقْرَبِيْنَ ۚ إِنْ يَّكُنْ غَنِيًّا أَوْ فَقِيْرًا فَاللّٰهُ أَوْلٰى بِهِمَا ۖ فَلَا تَتَّبِعُوا الْهَوٰٓى أَنْ تَعْدِلُوْا ۚ وَإِنْ تَلْوٗٓا أَوْ تُعْرِضُوْا فَإِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا (النساء:136)

يٰٓأَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ بِالْقِسْطِ ۖ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰٓى أَلَّا تَعْدِلُوْا ۚ اِعْدِلُوْا ۗ هُوَ أَقْرَبُ لِلتَّقْوٰى ۖ وَاتَّقُوا اللّٰهَ ۚ إِنَّ اللّٰهَ خَبِيْرٌ بِمَا تَعْمَلُوْنَ (المائدۃ:9)

وَمِمَّنْ خَلَقْنَآ أُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ (الاعراف:182)

అల్లాహ్ తాలా ఏ ప్రామాణికములో న్యాయమును, ధర్మమును స్థాపించాలని ముసల్మానులను ఆదేశించినాడో ఆ ప్రామాణికము మరే ఇతర ధార్మిక గ్రంథాలలో మనకు కనిపించదు. కాని దుర దృష్టవశాత్తు నేడు ముసల్మానులలో గల అన్ని రంగాలలో ఒక పెద్ద వర్గం రాజకీయ నాయకులలో, ఉలమాలలో ఈ న్యాయమును, ధర్మమును పాటించడం లేదు. అదే విధముగా కుటుంబాలలో, సమాజంలో, ముస్లిం సమాజంలో, అన్ని వ్యవహారాలలో అల్లాహ్ తాలా సూచించినట్లు, ఒక విశ్వాసి పట్ల నమ్మకం ఉంచినట్లుగా న్యాయము, ధర్మమును పాటిస్తున్నట్లు మనకు ఎక్కడ కనిపించదు. గృహాలలో తగాదాలు తలెత్తడం, వాటి కోసం కొన్ని సందర్భాలలో పురుషులు, మరి కొన్ని సందర్భాలలో స్త్రీలు తప్పడు సంఘటనలతో న్యాయస్థానమును ఆశ్రయించడం జరుగుతుంది. తప్పడు సాక్షాధారాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. అన్యాయముగా హక్కులు సాధించడం కోసం, లేదా ఇతరుల హక్కులను హరించివేయడం కోసం, అబద్దం, కల్పితాలను వినిపించడం జరుగుతుంది. మొత్తానికి ఒక పెద్ద సంఖ్య తమ హక్కులను పొందడం కోసం, అది తన హక్కుగా భావించి ఇతరుల హక్కును హరించివేయడం కోసం సత్యమును ఉపయోగించరు. అబద్ధమాడుతారు. న్యాయస్థానాలను కూడ మోసం చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో తిర్మాణం చేయువారు తమ స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీర్మాణం చేయడం జరుగుతుంది. మొత్తానికి వ్యవస్థయే చెడిపోయినదా? అన్నట్లుగా అనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికి ఈ అన్యాయం వలన సమాజంలో చెడు వ్యాపిస్తుంది.

మరల జాతీయ స్థాయిలో చూసినచో అధికారులు కూడ న్యాయపు ప్రామాణికమును పూర్తి చేయడం లేదు. ఇటు ప్రజల కోసం న్యాయాన్ని పాటించక పోవడమే గాకా, అటు దేశాల మధ్య గల సత్సంబంధాలు నెలకొల్పుటలో కూడ న్యాయమును

పాటించడం లేదు.

ఉలమాలు ధర్మాన్ని తమ స్వప్రయోజానాలను పొందుటకు ఒక మాధ్యమముగా తయారు చేసుకున్నారు. కాని ముసల్మానులు మాత్రం మేము ఉత్తమ సమాజానికి చెందిన వారమని, కేవలం ఇస్లాం ధర్మమే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రచారం చేసుకుంటారు. ఒకవేళ ముసల్మానులు అల్లాహ్ ఆదేశానుసారం నడుచుకున్నచో, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ఆచరించినచో వాస్తవానికి ముసల్మానులే ఉత్తమ సమాజీకులగుదురు. నిశ్చయముగా ఇస్లాం ధర్మమే సమస్యలన్నింటికి సరైన పరిష్కార మార్గంను చూపుతుంది. నిబంధన ఏమిటంటే దాని బోధనల ప్రకారం న్యాయమును, ధర్మమును అనుసరించాలి.

నేను పఠించిన సూక్తులు మూడు వేరువేరు అధ్యాయములోనివి. అవి అన్నిసా, అల్ మాఇయిదా, అల్ ఆరాఫ్.

అన్నిసా అధ్యాయపు సూక్తి యొక్క అనువాదం ఈ విధముగా గలదు. ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకుగాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము. అల్లాహ్ కు సాక్షులుగా నుండుము. ఎవరినెద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారనైనను, లేని వారైనను వారి వురి ఉత్తమ హితోషి అల్లాహ్. తుచ్ఛ కోరికలను మీరు అనుసరించుతున్నంత వరకు మీరు న్యాయసమ్మతంగా ప్రవర్తించలేరు. మీరు సత్యమును దాచి సత్య ప్రకటణకు ఆటంకము కల్గించినచో మీరు చేయుచున్నందతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకోగలడు. (అన్నసా:136)

గొప్ప న్యాయమును స్థాపించుటకు ఈ ఆదేశము గలదు. స్వంత కుటుంబ విషయములు, సామాజిక విషయములలో కూట ఎటువంటి పరిస్థితులు ఎదురైనా న్యాయమును సదా స్థాపించవలెను. అల్లాహ్ తాలా కొరకు, అల్లాహ్ తాలా ఆదేశముల మేరకు విశ్వాసి సాక్ష్యము ఉండవలెను. అల్లాహ్ తాలాపై సంపూర్ణ నమ్మకము యుండి, విశ్వాస ప్రామాణికము గొప్ప స్థాయికి చేరి గట్టిగా యున్నప్పడే ఇది సాధ్యమగును. తనకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధమైనప్పుడు, తన భార్య పిల్లలకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధమైనప్పడు, అవసరమైనచో తల్లిదండ్రులకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధమైనప్పడు తమ సమీప బంధువులకు విరుద్ధముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధమైనప్పడే విశ్వాస గట్టితనం తెలియును. కోరికలను అనుసరించినచో న్యాయము నుండి దూరమగుదురు. తమకోరికలను అనుసరించినచో నీతి నిజాయితిని కోల్పోతారు.

అల్లాహ్ తాలా ఆశించిన విధముగా నీతి, నిజాయితి ప్రామాణికమును పొందనందుకే నేడు సమాజంలో అనేక సమస్యలు ఏర్పడినవి. తమ మాటలను వంకర తిరుగుడుగా చెప్పడం సర్వ సాధారణమైపోయినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన తరువాత కూడ ప్రపంచ ఆర్భాటాలకు ప్రభావితమై కొన్ని సందర్భాలలో మన లోని కొందరు ఇటువంటి మాటాలు మాట్లాడుతారు. సత్య దూరపు సాక్ష్యములు ఇస్తారు. ఇది చాలా విచారించదగిన విషయం. తమకు స్వంతముగా లేదా తల్లిదండ్రులకు నష్టము కలిగినను వంకర తిరుగుడు మాటలు మాట్లాగకూడదని అల్లాహ్ తాలా ఆదేశించెను. వాస్తవాలను మరుగున పొట్టుటకు మాట్లాడినట్లు లేదా నిజమైన సాక్ష్యమును తెలుపుటకు వెనుకాడుచున్నట్లు తెలియకూడదు. మనము రోజు వారి విషయములలో చూ

ఉతన&వఆనము. ఉదా॥ భార్య భర్తల విషయములు గలవు. ఖజాలో ఇటువంటి వారి చాలా సమస్యలు వస్తుంటాయి. కాని అక్కడ కూడ వీరు సత్యమును పాటించరు. ఆర్థిక లావా దేవీల విషయంలో కూడ వాస్తవాలను పూర్తిగా బయట పెట్టరు. కొందరు ధార్మిక విద్యావంతులు లేదా సేవలో ముందంజలో యున్నవారు కూడ అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటారు. బాహ్యంలో ఇంత పెద్ద విద్యావంతులు ఇటువంటి పనులు చేయగలరా? అని మానవుడు ఆశ్చర్యమునకు గురి అవుతుంటాడు. కాని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. తమకు వ్యతిరేకముగా, తమ తల్లిదండ్రులకు వ్యతిరేకముగా, తమ సమీప బంధువులకు వ్యతిరేకముగా మాట్లాడవలసి వచ్చినను సత్యమును. దాచిపెట్టరాదు. సత్యాన్ని బయట పెట్టుము. వీరు కేవలం తమ స్నేహంను నిలుపుకోవడం కోసం, తమ స్వప్రయోజనాలను పొందడం కోసం సత్యాన్ని దాచిపెట్టెదరు. లేదా వంకర టింకరగా మాట్లాడుతుంటారు. లేదా సత్యముతో కూడిన సాక్ష్యమును ఇవ్వకుండా దాచుకుంటారు. ఒకవేళ సత్యము బహిర్గతమైనను తమ వాదనలే సరైనవి అనే విధముగా, ఆ సత్యమును నుండి ఏ విధముగా బయటపడాలి, అవి తప్పని నిరూపించుటకు ఎలాంటి ఆధారాలను చూపాలి అని అన్ని ముందుగానే సిద్ధము చేసుకుంటారు.

కాని ఎల్లప్పడు గుర్తుంచుకోవలసిన దేమనగా, అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నీవు నడిచే ప్రతి నడవడికను అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును. అతనికి పూర్తి జ్ఞానం గలదు. అల్లాహ్ తాలాను ఎవరు మోసం చేయలేరు. ఈ ప్రపంచ ప్రయోజనాలను నీవు పొందుటకు ప్రయత్నిస్తున్నావు. ఒకవేళ దేవుని శిక్ష నుంఇ నీవు ఈ ప్రపంచములో తప్పించుకున్న పరలోకములో తప్పించుకోలేవు. మన ప్రతి పనిని గూర్చి పూర్తి అవగాహన కల్గిన అల్లాహ్ తాలా మనము చేసిన పనులన్నింటి చిట్టాను తీసుకవచ్చి మనముందు ఉంచును.

మనము విశ్వసించిన ఇమామ్ పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాములను పాటిస్తూ ఇతరులు కూడ ఆశ్చర్యమునకు గురి అయ్యే విధముగా గొప్ప ఉదాహరణలను నెలకొల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు చాలా కాలం పూర్వం, జరిగిన ఒక సంఘటణను ఇక్కడ వినిపించెదను. ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఒకసారి వారు (అ) తమ వంశీకులకు, వ్యవసాయ దారులకు మధ్య కొనసాగుచున్న వాజ్యములో సాక్ష్యమిచ్చుటకు హాజరైనారు. న్యాయం, ధర్మం రెండింటిని దృష్టిలో పెట్టుకొని సత్య సాక్ష్యము నిచ్చేను. ఫలితముగా ఆ వ్యవసాయ దారులకు లాభం చేకూరింది, వారి (అ) తండ్రి గారికి నష్టం వాటిల్లింది. నేను చెప్పిన విధముగా సాక్ష్యమివ్వనిచో మీకు నష్టము కలుగునని వారు (అ) గారి న్యాయవాది ముందుగానే వారి (అ) తో చెప్పిరి. అందుకు ఏది ఏమైనప్పటికి నేను సత్యాన్ని మాత్రమే తెలుపెదనని వారు (అ) సమాధానం ఇచ్చిరి. మొత్తానికి ఈ వాజ్యములో న్యాయమూర్తి వ్యవసాయదారులకు అనుగుణముగా తీర్పుని ఇవ్వడం జరిగింది. చూసేవారు ఈ విధముగా సాక్ష్యమిచ్చారు. వాజ్యము ఓడిపోయిన తరువాత, వారికి వ్యతిరేకముగా తీర్పు వచ్చిన తరువాత కూడ వారు (అ) ఎంతో సంతోషంతో న్యాయస్థానం నుండి బయటకు వచ్చిరి. తీర్పును గూర్చి తెలియని ప్రజలు వారి అనందమును చూసి

వారే వాఙ్మము గెలిచారని ఊహించుకోసాగిరి.

(సేకరణ : తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పుట 72-73. ఆయినా కమాలాతే ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 298).

మనము విశ్వసించిన ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుని నడవడిక ఇది. మనము కూడ మన వ్యవహారాలన్నింటిలో ఈ నడవడికనే అనుసరిస్తూ మనము ఇచ్చే సాక్ష్యములు ఏ స్థాయిలో గలవో ఒక్కసారి పరిశీలించుకోవాలి.

ఇదే విధముగా మరొక ఉదాహరణ కూడ గలదు. ఈ పశ్చిమ దేశాలలో అనేక మంది తమ ఆధాయమును తక్కువగా చూపి సేవ పన్నులను తగ్గించుకొనుటకు ప్రయత్నిస్తుంటారు. లేదా ప్రభుత్వం నుండి ఏదేని రాయితిని పొందుటకు ప్రయత్నిస్తుంటారు. కాని నేడు ప్రపంచ ఆర్థిక స్థితి క్షీణించినందున, ఈ పశ్చిమ దేశాల ప్రభుత్వాలు కూడ చాలా క్షుణ్ణముగా ఇక్కడి పౌరుల ఆధాయ వివరాలను పరిశీలించడం ప్రారంభించాయి. వారికి అనుమానం వచ్చిన చోట పరిశీలనలు చేయుచున్నారు. అందువలన అహ్మదీయులు తమకు, జమాఅత్‌కు ఎలాంటి తలవంపులు తీసుకరాకుండా అల్లాహ్ తాలా ప్రీతి కొరకు కొద్ది పాటి ఈ ప్రాపంచిక నష్టమును భరించగలరు. వాస్తవాలను మరుగున పెట్టకండి. ఎల్లప్పుడు సత్యమును పాటించండి. ఒకవేళ సంకల్పం సదుద్దేశమైనచో, అల్లాహ్‌తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకొని నిజాయితిగా నడుచుకున్నచో, తమ సాక్ష్యాలను ఉన్నత ప్రామాణికములకు అనుగుణముగా ఇచ్చినచో, సంరక్షకుడైన, సంపదను ఇచ్చు అల్లాహ్ తాలా స్వయముగా మన జీవనాధారమునకు తగిన మార్గాలను తెరుచును. మన సంపదలో అతడే శుభములను కల్గించును. కావున మనము ఎల్లప్పుడు ఈ విషయంలో తగు జాగ్రతలు తీసుకోవలసి ఉండును. ఒకవేళ మనము ఈ ప్రామాణికమునకు అనుగుణముగా న్యాయాన్ని అనుసరించనిచో గృహాలలో శాంతి, సౌఖ్యంలు ఉండవు. మనము ఉండే పరిసర ప్రాంతాలలో, పట్టణాలలో, సమాజంలో కూడ శాంతి, సౌఖ్యములు ఉండవు. దీనిపై ఆచరించనిచో జమాఅత్ సభ్యుల మధ్య కూడ సంబంధాలు దూరమవును.

ఎంతో ఆశ్చర్యకమైన విషయమేమనగా కొందరు అసత్యాన్ని, అన్యాయాన్ని ఎంతగా వంట పట్టించుకున్నారనగా, కొందరు యువతుల తల్లిదండ్రులు , మా అమ్మాయికి ఒకచోట సంబంధము కుదిరనచో వారి పూర్వ అత్తమామలు అక్కడి చేరుకొని అన్ని కల్పితాలు, అసత్యాలు, కథనాలు వల్లించి సంబంధాలను చెడగొట్టుచున్నారని నాకు పిర్యాదు చేయసాగిరి. అదే విధముగా కొందరు యువకులు కూడ వారి పూర్వపు అత్తమామలు వారి గురించి చెడుగా ప్రచారం చేస్తున్నారని కూడ పిర్యాదు చేయడం జరిగింది. వారికి వ్యతిరేకముగా సాక్షాలనిస్తూ, వారి సంబంధాలను చెడగొట్టుచున్నారు. లేదా ఆ సంబంధాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది చాలా భయంకరమైన చర్య.సమాజంలోని శాంతి భద్రతలను చెడుగొట్టునటు వంటి విషయం ఇది. అల్లాహ్ తాలా ఆదేశాల నుండి దూరమయ్యే విషయం ఇది. అల్లాహ్ తాలా చేసిన ఉపకారం వలన మనము నేటి కాలపు ఇమాంను విశ్వసించు భాగ్యమును పొందినాము. ఆపై అల్లాహ్ తాలా పరస్పరం సోదరులుగా మార్చుటకు తగిన ఏర్పాట్లు చేశాడు. కాని మనము మన స్వప్రయోజనాల కోసం, అహం వలన, మన ఆనందం కోసం, హృదయాలలో ఈర్ష్య, అసూయను పెంచుకొని ఇతరులతో ప్రతికారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటాము. ప్రతి కారం తీర్చుకొనుటకై దేవుని భయంను కూడ మనము మన హృదయాలలో నుండి తొలగించుకోవడం జరుగుతుంది. ఒకవేళ ఎవరి వలనైన ఏదైన నష్టము వాటిల్లినచో, ఆ సమస్య పరిష్కారం అయిన తరువాత, ఆ వ్యవహారం ముగిసిన తరువాత, నష్టము కల్గించిన వారి నుండి దూరముగా ఉండుటకు ప్రయత్నించగలరు. సర్వజ్ఞానుడైన అల్లాహ్ తాలాకు అన్ని సమస్యలను అప్పగించుము. అల్లాహ్ తాలాకు వ్యవహారమును అప్పగించుటలోనే ఒక విశ్వాసికి ప్రయోజనం గలదు.

మరల తమ సమాజంలో సామరస్యతను నెలకొల్పుటకు న్యాయమును, ధర్మమును, నిజాయితిని పాటించినప్పటికి విశ్వాసులకు అల్లాహ్ తాలా ఈ విధముగా బోధించసాగెను. తమ సమాజంలో, జాతి వ్యవహారములో నుండి బయటకు వచ్చి మిక్కిలి న్యాయమును, ధర్మమమును , నిజాయితిని స్థాపించుటకు ప్రయత్నించవలెను. మీ శత్రువులతో కూడ మీరు న్యాబద్ధముగా వ్యవహరించనిచో మీరు విశ్వాస ప్రామాణికమును పూర్తి చేయువారు కాదనే విషయమును మీరు గుర్తుంచుకోగలరు. అందువలనే అల్లాహ్ తాలా సూరయే మాయిదాహ్: 9లో ఈ విధముగా తెల్పుచున్నాడు.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయం కొరకు దృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు గల శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాకా! న్యాయము చేయుము. అది ధర్మమమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుము. నిశ్చయముగా మీరు చేయుచున్నదంతయు అల్లాహ్‌కు విధితమే. (అల్ మాయిదా: 9)

కొన్ని చోట్ల మతపరమైన విభేధాలు ఉంటాయి. ఈ కారణం వలన ఇతర మతస్థులు దౌర్జన్యం కూడ చేస్తారు. ఇలాంటి పరిస్థితులలో జాతులు, మతాలతో దౌర్జన్యమునకు పాల్పడుచు న్యాయమును పాటించకుండా ప్రతికారం తీర్చుకొనుట ఒక విశ్వాసికి తగదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) ఒక బోధన సమయంలో ఇలా తెల్పిరి. ఉదా॥ నేటి కాలంలో ఆర్యులు ముసల్మానులను ఉద్యోగ విషయములో ఇబ్బందులకు గురి చేయుచున్నారు. వారు వారిని తొలిగించినప్పటికి ముసల్మానులు వారితో ప్రతికారం తీసుకోకూడదు. అప్పడే మనం ఈ ఆదేశాను సారం అనుసరించిన వారమగుదుము.

(హఖాయికుల్ ఫుర్ఖాన్ సంపుటి 2, పుట 85, తఫ్సీర్ మాయిదాహ్:9)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

న్యాయాన్ని పాటించకపోవడం ఒక విశ్వాసికి తగదు. న్యాయాన్ని పాటిస్తూ, నిష్ఠా పరతను అవలంభిచుటయే మరియు తమ వ్యవహారములన్నింటిని సర్వజ్ఞానుడైన అల్లాహ్‌కు అప్పటించడమే ఒక విశ్వాసి లక్షణము. అల్లాహ్ తాలా ఆదేశాలను తూచ తప్పక పాటించడము, వాటిని ఆచరించడం, వాటి విషయంలో ఏ మాత్రం ఆశ్రద్ధను చూపక పోవడం అనేది ఒక స్వచ్ఛమైన విశ్వాసి లక్షణము. కావున ఒక సచ్ఛమైన ముసల్మానుడి నడవడికను చూపడం కూడ విశ్వాసి లక్షణము. ఒక విశ్వాసుని పనులన్ని కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకై ఉండవలెను. ఇదే ఒక స్వచ్ఛమైన ముసల్మానుడి గుర్తింపు. న్యాయానికి అనుగుణముగా సాక్ష్యమివ్వడం అనగా, ఇస్లామీయ బోధనలకు ఉదాహరణగా నిలుస్తూ, ఇతర కుల, మతాల వారికి, ఇతర జాతుల వారికి ఆదర్శముగా నిలవడమేనని అర్థం. నేటి కాలంలో ముసల్మానుల అధర్మ వాఖ్యలను గూర్చి ఈ పశ్చిమ దేశాలలో కథలు కథలు గా చెప్పకోవడం జరుగుతుంది. తమ ధర్మానికి చెందిన వారికి న్యాయం చేయలేని స్థితిలో ఉన్నప్పడు ఇతర ధర్మాల వారికి ఏ విధముగా ముసల్మానులు న్యాయం చేయగలరని ప్రశ్నించడం జరుగుతుంది. ఇది చాలా పెద్ద హెచ్చరిక. ముసల్మానులు స్వయముగా తామ నడవడికలతోనే ఇస్లాంకు తలంపులు తెస్తున్నారు. అధికారులు ప్రజల హక్కులను హరించి వేస్తున్నారు. ప్రజలు ప్రభుత్వాలతో పోరాడుచున్నారు. జనవాసాలు ఉన్న ప్రాంతాలన్ని దౌర్జన్యానికి నిలయముగా మారుతున్నాయి. దౌర్జన్యానికి గురి అయ్యి నాశనమైపోతున్నాయి. పేరుగాంచిన ఇస్లామీయ వర్గాలు తమ వారిని హతమార్చుతున్నారు. ఇతర దేశాలకు వెళ్ళి అక్కడి వారిని కూడ హతమార్చుతున్నారు. పశ్చిమ దేశ ప్రజలు మా దేశ ప్రజలను హతమార్చుతున్నారు, కావున మేము కూడ ప్రతీకారం తీర్చుకొనుచున్నాము అని న్యాయబద్దమైన ప్రకటణలు ఇస్తున్నారు. వాస్తవానికి ముసల్మానులే ముసల్మానులను హత మార్చుకుంటున్నారు. ఈ విషయంలో ఇతరుల నుండి సహాయంను అందుకుంటున్నారు.

కొన్ని రోజుల క్రితం ఈ ఉగ్రవాదుల ఒక నూతన ప్రణాళిక వెలుగులోకి రావడం జరిగింది. ఇక్కడి దేశాలలో అవకాశాలను చూసి అల్లరులు, అలజడులను సృష్టిస్తున్నారు. ఇకపై మేము ఇక్కడి వారి పిల్లలను హతమార్చెదము. అది కూడ వారి తల్లిదండ్రుల కన్నుల ముందేనని ప్రకటణలు విడుదల చేస్తున్నారు. ఎందుకనగా ఇక్కడి దేశస్థులు మా దేశాలపై యుద్ధ విమానలతో బాంబులు కురిపించి మా పిల్లలను హతమార్చారు. మా ప్రాంతాలను నాశనం చేశారు. వాస్తవానికి ఈ బాంబుల వర్షం కూడ ముసల్మాను అధికారుల ఆదేశంతో కురిపించడం జరిగింది. మొత్తానికి ఈ జాతుల మధ్యగల శత్రుత్వం రాబోవు తరాల వారిలో కూడ శత్రుత్వంను పెంచుతుంది. ఇలాగే కొనసాగినచో ఈ పరంపర ఎక్కడ ఆగదు. అందుకోసమే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. ఒక జాతి పట్ల గల శత్రుత్వం నీవు నీ న్యాయాన్ని, ధర్మాన్ని విస్మరించు స్థాయికి చేర్చునంతగా శత్రుత్వంను పెంచుకోకూడదు. ఎలాంటి పరిస్థితిలోనైన మీరు న్యాయాన్ని ధర్మాన్ని పాటించాలి. న్యాయ ప్రామాణికమును విస్మరించడం వలనే ప్రపంచములో దౌర్జన్యము పెరిగిపోతుంది. ముసల్మానుల ఆచరణలు ఇస్లామీయ బోధనలకు విరుద్ధముగా ఉన్నాయనే ముస్లిమేతరులు కూడ మనలను వ్యతిరేకిస్తున్నారు. ముసల్మానులు తమ నడవడిక ద్వారా ఇస్లామీయ బోధనలను ప్రపంచానికి చాటి చెప్పతూ, ఇస్లాం ధర్మ ప్రచారం చేస్తూ ఉండాలి. కాని ఇక్కడ పరిస్థితులు పూర్తిగా భిన్నముగా ఉన్నాయి. ఇస్లామీయ దేశాలలో కేవలం దౌర్జన్యం అలజడులు తప్ప మరొక విషయమేది కనిపించడం లేదు. ఇస్లాం ధర్మము స్వచ్ఛమైనదని తెల్పుటకు అందమైన ఇస్లామీయ బోధనల సాక్ష్యమును ఇవ్వవలసి ఉండెను. పవిత్ర ఖుర్ఆన్ బోధన ఎంతో పవిత్రముగా ఉన్నదో చూడండి, ఒక జాతి పట్ల గల ద్వేషము మిమ్ము న్యాయమును, ధర్మమును విస్మరించు స్థాయికి చేరునట్టిది కాకూడదని బోధించడం జరిగింది. ఈ బోధన మరే ఇతర ధర్మ గ్రంథాలలో బోధించబడలేదు. న్యాయాన్ని పాటించడానికి ఎలాంటి ప్రత్యేకత అవసరం లేదు. ముసల్మానులు, ముస్లిమేతరులు ఇరువురికి న్యాయాన్ని అనుసరించే హక్కు ఉంది. అంతేగాకా శత్రువులతో కూడ న్యాయముగా వ్యవహరించవలెను. ఈ విషయం వైపు చాలా శ్రద్ధను చూపించడం జరిగింది. ఇది ఎంతటి అందమైన బోధన. కాని విచారించదగిన విషయమేమనగా ఇంతటి అందమైన బోధనలు ఉన్నా కూడ ముసల్మానులు ముస్లిమేతర ప్రపంచంలోకి చొచ్చుకొని వచ్చితమ దుష్కర్మల వలన ఇస్లాంకు చెడ్డ పేరు తెస్తున్నారు. సాధారణ ముసల్మానులు, ముసల్మాను అధికారులు, ఉలమాలు అందరు ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుచున్నారు. వీరి ఈ దుశ్చర్యలు మనపై ఒక క్రొత్త బాధ్యతను వేస్తున్నాయి. అదే మనగా ప్రపంచములో శాంతి, సామరస్యతలు నెలకొల్పడానికి ఇస్లాం ఏ స్థాయిలో న్యాయాన్ని , ధర్మాన్ని, పాటించాలని ఆదేశిస్తుందో, ఆ ఆదేశాలను పాటిస్తు ఇస్లాం ధర్మము శాంతియుత ధర్మమని ప్రపంచానికి చాటి చెప్పాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో ఎంతటి సూక్ష్మ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

దృష్టితో ఆలోచిన్తూ, ఏ విధముగా తమ అనుచరులతో ఆచరింపజేశారో అందుకు తగిన కొన్ని ఉదాహరణలను ఇక్కడ ప్రస్తావించెదను.

ఒక సందర్భములో సమాచార సేకరణ కోసం కొంత మంది అనుచరులను మక్కాకు పంపించడం జరిగింది. ఆ కాలంలో ముసల్మానుల పరిస్థితి చాలా దయనీయముగా ఉండెను. శత్రువుల దాడులు మరియు ముసల్మానులకు నష్టాన్ని కల్గించాలని ఎప్పడు ప్రయత్నించేవారు. అలాంటి పరిస్థితులలో సమాచారం సేకరించడం కోసం ముసల్మానులు వెళ్ళగా మక్కా హద్దులో వారికి కొందరు వ్యక్తులు కనిపించిరి. వారు శత్రువు వర్గాలకు చెందిన వారు. వారు తమను చూసారని, వీరు వెళ్లి మక్కా వారికి సమాచారం ఇచ్చినచో వారు తమ పై దాడి చేయునని, హతమార్చునని తలచి, ఆ అనుచరులు ఆ వ్యక్తులపై దాడి చేసి వారిలో ఒకరిని లేదా ఇద్దరిని హతమార్చిరి. ఈ సహబాలు మదీనాకు చేరుకున్న సమయంలోనే వీరి వెనుకాల మక్కా వాసుల ప్రతినిధి బృంధం మదీన చేరుకొని మీ వారు ఈ విధముగా మా వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులను హతమార్చి వచ్చారు. అది కూడ పవిత్ర ప్రాంతంలో అని హుజూర్ గారికి తెలుపగా, అందుకు హుజూర్ (స) మీరు కూడ మాపై దౌర్జన్యం చేస్తున్నారు, ఇప్పడు మీపై దౌర్జన్యం జరిగినందుకు ఎందుకు ఇంతగా ఆవేధన వ్యక్తం చేస్తున్నారని సమాదానం ఇవ్వకుండా , వెంటనే వారు సమస్యను పరిష్కరించడం మొదలు పెట్టిరి. వారికి ఇచ్చిన సమాధానం ఏమిటనగా, మీ విషయంలో పొరపాటు జరిగింది. మీకు అన్యాయం జరిగింది. పవిత్ర ప్రాంతంలో ఉండడం వలన ఆ వ్యక్తులు బహుశా పూర్తిగా దాడిని ఎదుర్కొలేక పోయి ఉండవచ్చును. కావున అరబ్ సాంప్రాదాయం ప్రకారం ఇరు వ్యక్తుల రక్త పాతానికి తగిన మూల్యం చెల్లిండం జరుగునని హుజూర్ (స) ఆ బృంధం వారికి తెలియజేయుచూ, మీరు ఇలాంటి పని ఎందుకు చేశారని అనుచరులను గట్టిగా మందలించిరి.

(షరఅ జర్కాని, అలా మవాహిబు ద్దునియా, సంపుటి 2, పుట 238-241)

అదే విధముగా మరొక సంఘటన ఇలా గలదు. ఒక యుద్ధంలో పొరపాటున ఒక మహిళ అనుచరుల చేతిలో హత్యగావించబడినది. ఈ విషయం తెలియగానే వారు (స) అనుచరులపై చాలా కోపాన్ని ప్రదర్శించిరి. ఉల్లేఖనంలో తెల్పిన ప్రకారం హుజూర్ (స) చూపిన ఆవేశంను గతంలో ఎన్నడు చూడలేదు. పొరపాటున హత్య చేయబడిందని కూడ తెలుపడం జరిగింది. పొరపాటున హత్యచేయబడినప్పటికి ఆ మహిళ విషయంలో న్యాయం జరగలేదని ఎంతో ఆవేదనను వ్యక్త పర్చిరి.

(సహీ బుఖారి, కితాబుల్ జిహాద్ వ సైర్, బాబ్ కతలు సుబ్‌యాను ఫిల్ హర్బి హదీస్ సంఖ్య : 3014)

ఒక ముసల్మాను మరియు ఒక యూదుని మధ్య ఏర్పడిన సమస్యకు ఏ విధముగా న్యాయబద్ధమైన తీర్పునిచ్చారో చూడండి. ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఒక అనుచరుడు ఒక యూదునికి నాలుగు దిర్‌హంల అప్ప ఉండెను. అప్ప గడువు కూడ ముగిసి పోయింది. ఆ యూదుడు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫలానా మీ అనుచరుడు నాకు నాలుగు దిర్‌హంల అప్ప ఉన్నాడు, కాని ఇంత వరకు నా అప్పను చెల్లించలేదని పిర్యాదు చేసెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అనుచరుడిని పిలిపించి ఆ యూదుని అప్ప చెల్లించమని తెలుపెను. ఆ అనుచరుడి పేరు అబ్దుల్లాహ్. అందుకు హజ్రత్ అబ్దుల్లా గారు నిన్ను సత్యంతో అవతరింపజేసిన ఆ దేవుని సాక్షిగా తెలుపుచున్నాను. అప్ప చెల్లించే శక్తి నాకు లేదు. మరల ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని అప్పను చెల్లించమని ఆదేశించెను. అందుకు అబ్దులా మరల అదే సమాధానంను ఇచ్చెను. ఆపై మీరు నన్ను ఖైబర్ కు పంపించండి, యుద్ధ సంపదలో వచ్చిన బాగంలో నుండి నేను నా అప్పను తీర్చి వేయుదునని వేడుకొనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని అప్ప చెల్లించమని మరల ఆదేశించెను. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని విషయంను మూడు సార్లు చెప్పినచో అది చివరి తీర్మాణమని అర్థం. కావున అబ్దుల్లా గ్రామములోకి వెళ్లి తన దుప్పటిని నాలుగు దిర్‌హంలో అమ్మివేసి తన తలకు ఉన్న వస్త్రంను నడుంకు కట్టుకొని తన అప్పను చెల్లించెను.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 336, హదీస్ 15570)

ఈ ప్రామాణికమును వారు నెలకొల్పిరి. అవకాశం అడిగినందున అవకాశం ఇవ్వమని వారు (స) యూదుడిని అడగలేదు. వెంటనే అప్ప తీర్చమని తన అనుచరుడిని ఆదేశించిరి. అందుకోసం అతడు తన శరీరంపై గల దుస్తువులను కూడ అమ్ముకోవలసి వచ్చింది.

అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుచు మనము జీవితము గడుపువారము అగుదుము గాకా!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ హక్కులను చెల్లించు వారమగుదుము గాకా! మనము ఇతరుల కొరకు ఆదర్శముగా నిలుచువారమగుదుము గాకా!. (ఆమీన్)

**123వ జల్సా సాలాన ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**






ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నపుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించు చున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము వెళ్ళుచున్నాము. ఇప్పుడీ క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్య జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్చర్యము కలుగును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్దీ తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చాత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు.

జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علیٰ کل شیءٍ قدیر అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నియమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్)

**జల్సా రోజులలో మన ప్రతి కార్యము దుఆలతోనే సాఫల్యమగును. అందువలనే విధులు నిర్వహించువారు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపవలెను. జల్సాలో విధులు నిర్వహించడం ఆరాధనలో భాగమేనని ప్రతి సేవకుడు గుర్తుంచుకోవాలి. విధులు నిర్వహిస్తున్న సమయంలో మస్జిద్‌లో నమాజ్ చేసుకొను అవకాశం లేకున్నచో ఆ తరువాత ప్రతి శాఖ వారు వేరు వేరుగా తప్పనిసరిగా సామూహికముగా నమాజ్‌లు చేసుకోవాలి.**

జల్సా సాలాన కెనడా సందర్భమున సేవకులను ఉద్దేశించి హుజూర్ గారు ప్రసంగించిరి. **6/10/2016.**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ తషహ్హుద్, తస్మియా పఠించిన తరువాత ఇట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్య అల్లాహ్ తాలా కృపానుసారం విశ్వవ్యాప్తముగా జమాఅత్ స్థిర పడిన ప్రతిచోట ధార్మిక సభలు నిర్వహించడం జరుగుతుంది. జల్సా ఏర్పాట్లు కొరకు సేవకులు కూడ ఉంటారు. అల్లాహ్ తాలా దయ వలన జమాఅత్ ఏర్పడిన ప్రతి చోట జల్సా ఏర్పాట్ల కొరకై సేవకులు తమ బాధ్యతలను నిర్వర్తించుట కొరకై ప్రత్యేక శిక్షణ తీసుకోవడం జరుగుతుంది. వివిధ చోట్ల జల్సాలను నిర్వహిస్తున్న సందర్భములో మరియు నేను ప్రత్యేక్షముగా పాల్గొంటున్న యు.కే మరియు ఇతర ప్రాంతాలలో సేవలకులను ఉద్దేశించి సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఆ సూచనలు అల్లాహ్ తాలా కృపానుసారం ఎం.టి.ఏ ద్వారా అన్ని ప్రాంతాలకు చేరుకుంటాయి. ఎం.టి.ఏ తో ముడిపడి ఉన్న ప్రతి ఒక్క సేవకుడు తమ బాధ్యతలను తెలుసుకొంటాడు. అయినప్పటికి బాధ్యతలను గుర్తు చేయడం కూడ అల్లాహ్ తాలా ఆజ్ఞలలో భాగమే.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: జల్సాలో సేవకులుగా వచ్చు ప్రతి ఒక్కరు స్వంత ఆసక్తితోనే వచ్చారని, బలవంతముగా కాదని, కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు సేవ చేయుటకు వచ్చామని గుర్తుంచుకోవలెను. మానవుడు తమ ఇంటికి వచ్చే అతిథికి వీలైనంతలో స్థోమతను బట్టి మర్యాదలు చేస్తాడు. మనకు ఎంతో గౌరవ నీయులైన వ్యక్తి అతిథులకు సేవ చేయాలని సూచించారు. ప్రత్యేకించి దైవ చింతనతో ప్రయాణించే అతిథులకు ప్రత్యేక శ్రద్ధతో మర్యాదలు చేయవలసిన అవసరం ఉన్నది.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: నేను చాలా సంవత్సరాల తరువాత ఇక్కడి కెనడా జల్సాలో పాల్గొంటున్నాను. నా దృష్టిలో ఇక్కడి ఏర్పాట్ల విషయంలో కెనడా జల్సాలో సేవ చేయు సేవకులు తమ కార్యకలాపాలను నిర్వహించ డంలో ప్రతి చిన్న కార్యమును ప్రత్యేకముగా అర్థం చేసుకొనే అనుభవజ్ఞు లైనారని నమ్ముతు న్నాను. ఇన్షా అల్లాహ్. నేను వారి పట్ల నమ్మకం కల్గి యున్నాను, అయినప్పటికి కొన్ని సందర్భాలలో క్రొత్తగా వచ్చు సేవకులు కూడ ఉంటారు. గత కొన్ని సంవత్సరాల నుండి పాకిస్తాన్ నుండే సేవకులు వస్తూ ఉన్నారు. పాకిస్తాన్‌లో ప్రత్యేకించి రబ్వాలో జల్సా జరిగినంత కాలం వారిని అనుభవజ్ఞులుగా పరిగణించే వారు. పాకిస్తాన్‌లో దాదాపు 1984 సంవత్సరము నుండి నేటి వరకు 33, 34 సంవత్సరాల నుండి జల్సా నిర్వహించడం లేదు. ఒకప్పుడు అక్కడ జల్సాలో సేవకుల ఒక తరం వృద్ధాప్యంనకు చేరుకున్నది. పెద్ద వయస్సు గల కొందరు వృద్ధులు బహుశ ఈ లోకము నుండి వెళ్ళిపోయారు. అప్పుడు ఎవరైతే బాల్య దశలో ఉన్నారో, వారు యువకులై బహుశ అన్సార్ దశకు చేరుకున్నారు. పాకిస్తాన్ నుండి ఇక్కడకు వచ్చు ప్రతి సేవకుడు వారు రబ్వా లేదా ఇతర ప్రాంతాలకు చెందిన వారైనను వారికి అంతగా అనుభవం ఉండి ఉండదు. రబ్వాలో ప్రతి సంవత్సరము లేదా సంవత్సరములో అనేక సార్లు డ్యూటీలు నిర్వహిస్తారు. ఎప్పటికైన అల్లాహ్ తాలా పరిస్థితులను చక్కదిద్దినచో వెంటనే బాధ్యతలను నిర్వహించుటకు లంగర్ (వంటశాల)లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికి శిక్షణ కాలం నుండి వెళ్ళడం, ఏదైనా కార్యమును అనుభవంతో నిర్వహించడం, ప్రత్యక్షముగా అతిథులకు సేవ చేయడం వేరు. అందు చేతనే క్రొత్తగా సేవ చేయుటకు వచ్చు వారిలో అప్పటి చిన్న పిల్లలు, నేడు యువకులై సేవకులుగా మారిరి. క్రొత్తగా వారిలో కొందరు పదవీ దారులు, సేవకులుగా ఉన్నారు. ఎక్కడ విధులు నిర్వహించ వలసినప్పటికి కొన్ని ఇబ్బందులను ఎదుర్కో వలసి ఉంటుంది. కొందరు విధులు నిర్వహించే వారికి కోపం తెప్పించుటకు ప్రయత్నింతురు. కొన్ని పరిస్థితులలో సహనం కోల్పోయి చిరాకు పడడం జరుగుతుంది. కాని ఒక అహ్మది ఎల్లప్పుడు ఉన్నత వ్యక్తిత్వంతో ఉండవలెనని గుర్తుంచుకోవాలి. ఇతరుల చెడు ప్రవర్తన అతని వ్యక్తిత్వంపై ఏ మాత్రం దుష్ప్రభావం చూపకూడదు. అత్యంత ఇబ్బందికరమైన పరిస్థితులలో కూడ చిరునవ్వుతో తమ కార్యాన్ని నిర్వహిస్తుండడం ఉత్తమమైన సుగుణం. అతిథులతో ఏ విధముగాను చెడుగా ప్రవర్తించ కూడదు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెలుపెను: ఈ విషయములను సహాయకులు, సేవకులు తమ అధికారులకు తెలుపవలెను. వారు తమ అమీర్ గారికి ఫలాన వారు ఈ విధముగా చెడుగా ప్రవర్తిస్తున్నారని తెలపాలి. ఫలితముగా వారు క్రమ శిక్షణ శాఖ వారికి వివరించి సంస్కరించే ప్రయత్నం చేస్తారు. అంతేకాని ఎవరు కూడ ప్రత్యక్షంగా జగడ మాడరాదు.

ట్రాఫిక్‌ను నివారించే వారు పార్కింగ్ సమయంలో, మునుపటి కన్న ఎక్కువ కార్లు అయ్యాయి కాబట్టి ట్రాఫిక్‌ను నివారించేందుకు సరైన మార్గ నిర్దేశనం చేయాలి. వాటిని పార్కింగ్ స్థలమునకు తీసుక వెళ్ళడం కష్టమైన కార్యమే. కొందరు అక్కడ పార్కింగ్‌నకు స్థలం లేకున్నను బలవంతముగా పార్కింగ్ చేయుటకు ప్రయత్నిం చుదురు. అలాంటి పరిస్థితులలో వారితో ప్రేమతో వ్యవహరిం చుము. ఎవరైతే నియమ నిబంధనలను ఉల్లఘించు దురో వారిని గురించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఫలితముగా క్రమశిక్షణ శాఖ వారు వారికి సమస్యను వివరించి సంస్కరించుటకు ప్రయత్నించుదురు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా ప్రసంగించిరి. : అదే విధముగా భోజనం చేయు సమయంలో అనేక మంది పలు రకాల అభిరుచులు, అలవాట్లను కల్గి యుందురు. కొందరు భోజనం చేయు సమయంలో నాటకాలు కూడ చేస్తుంటారు. ఆ సమయంలో అచట సేవ చేయు కార్యకర్తలు వారి నాటకాలను సహనంతో భరించండి. తల్లి తన బిడ్డకు భోజనం తినిపిస్తున్నప్పుడు ఎంత సంయమనం పాటిస్తుందో ఆ విధమగా సంయమనమును పాటిస్తూ, వారితో చెడుగా ప్రవర్తించరాదు.

అదే విధముగా పరిశుభ్రతకు చెందిన శాఖ కూడ గలదు. పరిశుభ్రత ఎంతో ముఖ్యమైనది. జల్సాలో సేవ చేయువారు కూడ పరిశుభ్రతను పాటించవలెను. ఇందుకు ప్రత్యేకముగా ఆరోగ్యము -పారిశుధ్యం అనే ఒక శాఖను కేటాయించడమైనది. ఏ పనిని కూడ తక్కువగా అంచన వేయరాదు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిర్వర్తించవలెను. ప్రతి కార్యమును చిరునవ్వుతో చేసేందుకు ప్రయత్నించవలెను.

ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సెక్యూరిటి కేవలం రక్షణ విభాగంలో

గల విధులు నిర్వహిస్తున్న వారే కాకుండా ప్రతి సేవకుడు తమ తమ పరిధిలో తామ ప్రాంతానికి కుడి ఎడమల వైపు ప్రత్యేక దృష్టిని కేంద్రికరిస్తూ ఎల్లప్పుడు అప్రమత్తముగా ఉండాలి.

జల్సా జరుగుచున్న రోజులలో ప్రతి కార్యము దుఆల ఫలితముగా సాఫల్యము పొందుననే విషయమును ముఖ్యముగా గుర్తుంచుకోవాలి. అందుచేత విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. జల్సాలో విధులు నిర్వహించడం కూడ ఆరాధనలలోని ఒక భాగమేనని గుర్తుంచుకోవాలి.

నమాజ్ చేయు ఆజ్ఞా ఉన్న ప్రతి చోట సామూహికముగా నమాజ్ చేయు ఆజ్ఞాయే గలదు. కావున ప్రతి ఒక్కరు సామూహి కముగా నమాజ్ సల్పుట తప్పనిసరి. జల్సా విధి నిర్వాహణ సమయంలో మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ సల్పే అవకాశం లేకున్నచో ఆ తరువాత ప్రతి శాఖ వారు వేరు వేరుగా సామూహిక నమాజ్‌లు సల్పవలెను. అధికారులు కూడ సామూహి కముగా నమాజ్ సల్పే విధముగా తగు చర్యలు తీసుకోవాలి.

అల్లాహ్ తాలా ఈ జల్సాను అన్ని విధాలుగా శుభప్రధము చేయుగాకా!. అల్లాహ్ తాలా మీ అందరికి ఉత్తమ సేవ చేయు భాగ్యము కల్గించు గాకా!. తదుపరి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆ చేయించినారు.

దుఆ తరువాత అజాన్ అయినది. నమాజ్‌కు ఇంకా సమయం ఉన్నందున హుజూర్ అనేక శాఖల ప్రతి నిధులతో వారి పరిధిలో ఉన్న పనులను స్థితిగతులను సమీక్షించిరి. ఆతిథ్య శాఖకు చెందిన అధికారితో అతిథులకు ఎక్కడెక్కడా నివాసపు ఏర్పాట్లు చేసినారని వారిని అడిగి తెలుసుకొనిరి. మదర్సతుల్ హాఫిజ్, ఆయిషా అకాదమి, గెస్ట్ హౌజ్, జామియా హాస్టల్ పీస్ విలేజిలో నివాసం ఉండువారు అతిథిల కోసం స్వచ్ఛంధముగా తమ గృహాలను ఇచ్చినట్లు కూడ తెల్పిరి. ప్రస్తుతం అమెరికా నుండి సుమారు 1500 వందల మంది అతిథులు వచ్చినారని కూడ హుజూర్‌కు తెలుపడం జరిగినది. అందుకు హుజూర్ గారు వచ్చిన అతిథులు వెను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా? లేదా? అని కూడ అడిగి తెలుసుకొనిరి. సమాధానముగా ఆ అధికారి అమెరికా, మరియు ఇతర దేశాల నుండి వచ్చిన వారికి జమాఅత్ కార్డులు ఉపయోగ పడుతాయని తెల్పెను.

ఆతిథ్య విభాగానికే చెందిన మరొక శాఖ భోజన సదుపాయాలు కల్పించడం వారిది. ఆ శాఖకు చెందిన ప్రతినిధిని హుజూర్ గారు వివరాలు అడిగి తెలుసుకోగా, బస చేసిన ప్రతి చోట భోజన సాదుపాయాలు కల్పించడం జరిగినదని ఆ శాఖకు చెందిన ప్రతి నిది సమాధానం ఇచ్చిరి.

ఆ తరువాత హుజూర్ గారు స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణములను సమీక్షిస్తూ, అందుకు తగిన ఏర్పాట్లను, మరియు మరుగుదోడ్ల పరిశుభ్రతను గూర్చి ప్రశ్నించగా, స్త్రీ, పురుషుల జల్సా ప్రాంగణము, హాలు, ఇరువైపుల సుమారు 80 మరుగుదోడ్లను కూడ ఏర్పాటు చేయడమైనదని ఆయా శాఖకు చెందని అధికారి సమాధానం ఇచ్చెను. పరిశుభ్రత శాఖకు చెందిన టీములు నిరంతరం పని చేయుచున్నాయని, హుజూర్ గారికి తెల్పిరి. హుజూర్ గారు పరిశుభ్రత వైపు ప్రత్యేక శ్రద్ధను చూపించాలని కూడ వారికి మరల సూచించిరి. తరువాత జామియా అహ్మదియ్యకు చెందిన విద్యార్థులను వరుస క్రమములో నిలబడాలని హుజూర్ గారు కోరగా, అందరు వరుస క్రమములో నిలబడిరి. వారితో మీకు వరుసగా రెండు మూడు రోజులు మేల్కొనే అలవాటు ఉన్నాదా? అని ప్రశ్నిస్తూ మీకు ఆ అలవాటు ఉండవలెనని, అందుకు రాంత్రిభవళ్ళు మేల్కొని పనులు చేసినచో అనుభవం కూడ వచ్చునని మరల హుజూర్ గారు స్వయముగా సూచించిరి.

హుజూర్ గారు జామియా విద్యార్థులను వారి తరగతుల ప్రకారం పిలుస్తు వారు జల్సా సమయంలో చేయు డ్యూటీలను గూర్చి ప్రశ్నించిరి.

అందుకు నాలుగురు, ఐదుగురు విద్యార్థులు తమ డ్యూటిలు జల్సా సాలాన కార్యలయంలో ఉన్నవని సమాధానం ఇచ్చిరి. అందుకు హుజూర్ గారు ఎక్కవ సంఖ్యలో విద్యార్థులను కార్యాలయ విధులలో నియమించారు. జామియా విద్యార్థులను పని ఎక్కువగా ఉన్న చోట నియమించాలని సూచించిరి. అందుకు జల్సా నిర్వాహణ అధికారి, వివిధ ప్రాంతాలలో వారిని అవసరాని కనుగు ణముగా తరలించాలనే ఉద్దేశంతో మరియు మరి కొందంరిని లంగర్ ఖానాలో నియమించనున్నట్లు సమాధానం ఇచ్చిరి. ఆతరువాత హుజూర్ గారు రాత్రి 8 గంటల ప్రాంతములో నమాజ్ మఘ్‌రిబ్ వ ఇషా లను చదువించి విడిది గృహామునకు వెళ్ళిరి.

★ ★ ★

## యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

**"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"**

( 12 వ పేజి తరువాత చదువుము)

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా దుఆ ఆమోద విశ్వాసపూరిత సంఘటనలు

మనము పవిత్రమైన 5వ ఖిలాఫత్ కాలములో నుండి జరుగుచున్నందున ఇది అల్లాహ్ తఆలా శుభము, ఉపకారము మాత్రమే. వారి ఉద్రేకపూరితమైన నాయకత్వములో అహ్మదియ్య బృందము విద్యుత్తు వేగముతో మైదానము తరువాత మైదానమును దాటుచు, గొప్ప గొప్ప లక్ష్యములను దాటుచుపోవుచున్నట్లు మనము స్వయముగా దర్శించుచున్నాము. వారితో దైవ వాగ్దానము --- యున్నది. అనగా ఓ మస్రూర్ నేను నీ వెంట యున్నాను. దేవుడు వారి వెంట యుండడమే అల్లాహ్ తఆలా అసాధారణ రీతిలో వారి బాధాతప్త, దుఃఖకర దుఆలను ఆమోదించుచున్నాడని తెలియుటకు సరిపడ నిదర్శనము. ఇందుకు అహ్మదియ్య జమాఅత్ మొత్తం సాక్ష్యముగా యున్నది. హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖిలాఫత్ ఆరంభము నుండే జమాఅత్ సభ్యులకు దుఆల వైపు సూచించుచున్నారని బాలునికి, వృద్ధునికి, యువకునికి తెలుసు.

ఇదియే కాక అహ్మదియ్య ఖిలాఫపత్ స్వర్ణోత్సవాల విజయము, సఫలము కొరకు దుఆల ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించిరి. ఇప్పుడు నేను వారి దుఆల ఆమోద కొన్ని సంఘటనలను శ్రోతలకు తెలిపెదను.

7 అక్టోబర్ 2005 రోజును అహ్మదీయులు ఎలా మరచిపోగలరు. పవిత్ర రమజాన్ మాసములో దుష్ట క్రూరులు పాకిస్తాన్ మండీ బహావుద్దీన్ ప్రాంతములో జమాఅత్ మస్జిద్‌లో ఫజర్ నమాజ్ చదువుచుండగా అమాయక అహ్మదీయులపై దౌర్జన్యము చేసిరి. దాని ఫలితముగా సుమారు 20 మంది అమరులై తమ నిజమైన యజమాని వద్దకు చేరుకొనిరి. ఈ విషయము హజ్రత్ అమీరుల్ మొమినీన్ గారికి అందగానే ఎంతో వ్యాకులత, దుఃఖముతో అదే రోజు ఖుత్బా జుమాలో ప్రస్తావించిరి. పీడిత అహ్మదీయుల కొరకు వారు దుఆ చేయుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ క్రూరులను స్వయముగా శిక్షించుగాక! వారి పదములు అక్షర రూపం దాల్చినవి. దేవుని ప్రకోపము ఇట్లు ఉప్పొంగెను.

'విని దేవుని ప్రకోపము ఉప్పొంగినది. అందరిని మ్రింగే విధముగా భూమి పలిగినది.'

మరుసటి రోజు ముజఫ్ఫరాబాద్ ప్రాంతములో ప్రళయ దినమును తలపించు భూకపంము సంభవించి మొత్తం నగరము నాశనమయ్యెను. గ్రామము మొత్తం తలక్రిందులయ్యెను. వేలాది మంది చనిపోయిరి. కోట్లాది కోట్ల నష్టము వాటిల్లెను. ఈ ప్రళయ దినమును తలపించు భూకంపములో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక అహ్మదీ ప్రాణ నష్టము సంభవించలేదు. ఫాతబిరూ యా ఉలిల్ అబ్సార్.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద విస్మరించలేని ఒక సజీవ మహిమ. 4 మే 2006 గురువారము. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ పశ్చిమ దేశముల పర్యటనలో భాగంగా ఫిజిలో యుండిరి. రాత్రి సమయం సుమారు 2:30 లేదా 3:00 గం॥లు. రబ్వా, లండన్, ప్రపంచ ఇతర దేశముల నుండి ఫోన్లు వచ్చుచున్నవి. ఇప్పుడు టి.వి. లో ప్రసారమగుచున్న వార్తల అనుసారము ఫిజి వెంట యున్న టోంగా దివిలో పెద్ద సునామి వచ్చినది. ఈ సునామి లక్షలాది మందిని ముంచి వేసిన, ప్రపంచములోని అనేక దేశములను నాశనము చేసిన ఇండోనేషియా సునామి కంటే పెద్దది. ఉ॥ 4.30 గం॥లకు హుజూర్ ఫజర్ నమాజ్ చదివించుటకు బయటికి వచ్చినప్పుడు హుజూరె అన్వర్ సేవలో తుఫాను గురించి నివేదిక అందించినారు. యోగక్షేమాలు తెలుసుకొనుటకు ఫోన్ ద్వారా వచ్చిన సందేశముల గురించి చెప్పనైనది. హుజూరె అన్వర్ ఫజర్ నమాజ్ చదివించిరి. దీర్ఘ సజ్దాలు చేసిరి. దేవుని ఆస్థానములో యాచించిరి. నమాజ్ ముగించుకొని దేవుని మసీహ్ ఖలీఫా జమాఅత్ సభ్యులనుద్దేశించి "బాధ పడకండి! అల్లాహ్ తఆలా అనుగ్రహించును. ఏమి కాదు" అనిరి.

అనంతరం హుజూరె అన్వర్ హోటల్ తిరిగి వెళ్లి పోయిరి. తిరిగి వచ్చిన తరువాత మేము టి.వి.ఆన్ చేయగా ఈ సునామి శక్తి తగ్గుతున్నదని వార్తలు ప్రసారం కావడం మొదలైనది. నెమ్మ నెమ్మదిగా దాని తీవ్రత ముగియుచున్నది. దాదాపు 2 లేదా 2:30 గం॥లలో ఈ సునామి పూర్తిగా అంతమైనదని వార్తలు వచ్చినవి. ఆ రోజు ప్రపంచము ఒక విచిత్ర దృశ్యము చూచెను. రాబోవు కొన్ని గం॥లలోనే లక్షలాది మందిని నాశనము చేసే, మొత్తం ప్రాంతమును భూమి నుండి అంతము చేసియుండే సునామిని వర్తమాన ఖలీఫా దుఆతో కొన్ని గం॥లలోనే అల్లాహ్ తఆలా అంతము చేసెను. ఆ రోజు ఫిజి పత్రికలలో సునామి దాటిపోవుట మహిమ కంటే తక్కువ కాదని వార్తలు ప్రచురించిరి. నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను, ఇందుకు సాక్షిని ఇది వర్తమాన ఖలీఫా దుఆ మహిమతోనే సాధ్యమైనది. కనుక నేడు జమాఅత్ ప్రగతి అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడినవి. ప్రపంచ జీవితము అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడెను.

నేడు అహ్యదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల సత్యమునకు సాక్షి. దైవ సాక్ష్యము! నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాకు సహాయముగా మరొక నాలుక మాట్లాడుచుండగా మనము స్వయముగా మన కనులతో చూచితిమి. తమ చెవులతో వింటిమి. ఖలీఫతుల్ మసీహ్ చేతుల శక్తికి మరొక హస్తము నడుచుచుండగా ప్రపంచము మొత్తం చూచుచున్నది. ప్రపంచములోని పెద్ద పెద్ద పార్లమెంట్ భవనములు ఈ పవిత్ర ఉనికి వెనుక దేవుని హస్తమున్నదని, దేవుని ద్వారా సహాయము పొందుచున్నారని సాక్ష్యమిచ్చుచున్నవి.

కనుక నేడు మనము ఎంతో అదృష్టవంతులము. ప్రతి రోజు మనము మన కనులతో మన ప్రియమైన యజమాని హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా గొప్ప నాయకత్వములో జమాఅత్ ప్రగతి, విజయముల దృశ్యములను చూస్తున్నాము. నిలబడుము! తమ ప్రతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక ప్రగతి కొరకు ఖిలాఫత్ పాదములలో తమ తల వంచుము. ఖలీఫతుల్ మసీహ్ చేతులలో తమ ఉనికిని స్నానము చేయించేవాని చేతిలో భౌతికకాయం యున్నట్లు అప్పగించుము. ఇందులోనే మన ప్రగతికి నమ్మకము గలదు. దుఆ గురించి ఆదేశించుచు ఖలీఫతుల్ మసీహ్ ఇట్లనిరి.

"అతడు నిజమైన వాగ్దానముల దేవుడని గుర్తుంచుకొనుము. అతడు నేడు అతని ప్రియమైన మసీహ్ జమాఅత్‌పై హస్తము వాల్చియున్నాడు. అతడు మనలను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు. గత ఖిలాఫత్‌లలో చేసినట్లు అతడు నేడు తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను పూర్తి చేయుచున్నాడు. గతములో ప్రసాదించినట్లే ఇప్పుడు కూడ ప్రసాదించుచున్నాడు, ప్రసాదించును. ఇన్షాఅల్లాహ్. కాని అవసరమున్న విషయమేమనగా ఒకరు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించక స్వయముగా మోసపోకూడదు. తన అంతమును చెడగొట్టుకోకూడదు. దుఆలు చేయుచు అతని వైపు మోకరిల్లుచు, అతని శుభమును యాచించుచు అతని ఆస్థానమున పడి యుండుము. ఈ దృఢమైన కడియమును పట్టుకొని యున్నచో ఎవరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక! **(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 354)**

అల్లాహ్ తఆలా సదా మనందరిని ఖిలాఫత్‌తో అనుబంధము కలిగియుండి, ధార్మిక సేవలను చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్. ✡✡✡

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 14 DEC 2017 Issue No. 50

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# దుఆల ఆమోద రూపంలో దైవ ఉనికి

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

ఉపన్యాసకులు:

**జహీర్ అహ్మద్ ఖాదిమ్** –( ఎడీష్నల్ నాజిర్ దావతె ఇలల్లాహ్ దక్షిణ భారత్, ఖాదియాన్) **(చివరి భాగం)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా దుఆల ఆమోద సంఘటనలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 20 జూలై 1986 ఖుత్బా జుమాలో దుఆ ఆమోద ఫలితముగా ఒక మిత్రునికి మహిమాన్వితముగా కనుల ఆరోగ్యమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

“ఢాకాకు చెందిన ఒక అహ్మదీ తన అహ్మదియేతర మిత్రుని గురించి ఇట్లు వ్రాసిరి. నేను వరుసగా లిటరేచర్ ఇచ్చుచుంటిని. క్యాసెట్లు కూడ వినిపించుచుంటిని. తద్వారా వారి హృదయము మారిపోయినది. జమాఅత్ లిటరేచర్‌తో వారికి అనుబంధము ఏర్పడినది. వారు ఉత్సాహముతో లిటరేచర్ అడిగి చదవడం మొదలు పెట్టిరి. ఇంతలోనే వారి కనులకు ఒక రకమైన వ్యాధి సోకినది. మీ కంటి చూపు పోవునని వైద్యులు సూచించిరి. ప్రపంచ వ్యాప్త విద్యానుసారము మీ కంటి చూపును రక్షించుటకు మాకెలాంటి సాధనము లభించడం లేదనిరి. ఈ అహ్మదియేతరుని విషయము ప్రజలకు తెలియగా ఇంకా అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు తెప్పించి చదువమని అనసాగిరి. అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు చదివినందున నీ కనులలో నరకము ప్రవేశించి నీ చూపును నాశనము చేసినది. అందుకు శిక్షగా నీకిది లభిస్తున్నది. వారీ విషయమును ఎంతో వ్యాకులతతో తన అహ్మదీ మిత్రునితో చేసెను. వారిట్లు సమాధానమిచ్చిరి. నీవు పూర్తి సంతృప్తితో యుండుము. నీవు కూడ దుఆ చేయుము, నేను కూడ దుఆ చేయుదును. మా ఇమామ్‌నకు కూడ దుఆ కొరకు వ్రాయుదును. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా శుభము కలిగించునో చూడుము. ఈ సంఘటన తరువాత కొన్ని రోజులలో వారి కనుల స్థితి మారిపోవడం మొదలైనది. చూస్తుండగానే పూర్తి చూపు తిరిగి వచ్చినది. రెండవ సారి వారు పరీక్ష నిమిత్తం వైద్యుల వద్దకు వెళ్లగా ఆ భయంకర వ్యాధి లక్షణము అసలు కనిపించడం లేదని అనిరి.”

**(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 25 జూలై 1986 ఖుత్బా జుమాలో ఇట్లనిరి.

“ఈరాన్ నుండి డా॥ ఫాతిమతుజ్జుహ్‌రా ఇట్లు వ్రాసిరి. నా ఏకైక కుమారుని కాలు బలహీనత వలన వ్యాధికి గురయ్యెను. రోజు రోజు స్థితి పడిపోయినది. తుదకు అతడు కుంటుకుంటూ నడవడం మొదలు పెట్టెను. వ్యాధుల నిపుణులకు చూపించబడెను. కాని నిర్ధారణ కాలేదు. వారు అతని ఆరోగ్యము గురించి నిరాశను వ్యక్తపరచిరి. నాకు అనుకోకుండా దుఆ గురించి ఆలోచన వచ్చెను. ఈ ఆలోచనతో నేను దుఆ చేసినాను. దుఆ కొరకు మీకు కూడ ఉత్తరము వ్రాసినాను. అల్లాహ్ తఆలా గొప్పతనము! వైద్యులు చికిత్స లేదని చెప్పిన రోగి అదే రోజు నుండి ఆరోగ్యము పొందడం ప్రారంభమయ్యెను. వైద్యులకు ఇతని వ్యాధి గురించి ఏమియును తెలియకపోయినందున వారు చికిత్స చేయలేక పోయిరి. ఆ రోజు నుండి చూస్తుండగానే చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు.” **(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసములో దుఆ ఆమోదమునకు చెందిన అత్యంత విశ్వాస భరిత, స్ఫూర్తిదాయక, మహిమాన్విత సంకేతము గల సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి.

“ఘానాకు నేను చేరినప్పుడు క్రైస్తవ ధర్మమునకు చెందిన అక్కడి ఒక చీఫ్ నానా ఏజేఫో గారు మొదటి రాత్రి నన్ను కలవడానికి వచ్చిరి. నమాజ్ తరువాత సమావేశములో నేను ప్రత్యక్షముగా మీ చేతిపై బైఅత్ చేయాలని కోరిరి. నేను మురబ్బి గారితో కారణము అడగగా వారు వినిపించిన విషయము నేను మీకు తెలిపెదను. వీరొక ప్రత్యేకమైన అగ్ని పూజ చేసే కుటుంబమునకు చెందినవారు. వీరిలో చాలా ఆచారాములు, ఘోర అనుమానములు యున్నవి. వీరి భార్య గర్భము ప్రతి సారి వృధా అయ్యేది. ఎప్పుడు కూడ గుడువు పూర్తి అయ్యేది కాదు. ఈ బాధను వారు క్రైస్తవ పాద్రీలకు చెప్పిరి. మంత్ర తంత్రము చేయువారి వద్దకు పోయిరి. కాని ఫలితము దక్కలేదు. ఒక సారి ఇట్లనిరి. నేను క్రైస్తవుడను. కాని దుఆల పరంగా క్రైస్తవ మతం మీద నమ్మకం సడలిపోయినది. మీరు దుఆ చేయుదురు, దేవుడు ఆమోదిస్తాడని మీ గురించి నేను వన్నాను. మీ ఇమామ్ గారికి ఇదంతా వ్రాసి పంపి, మేము ఆపదలో చిక్కుకున్నాము, ఆమె కొరకు దుఆ చేయగలరని తెలుపగలరు. వారు వారి దుఆ ఉత్తరము నాకు తెలిపినారు. ఇలా ఎందుకు జరిగినదో నాకు తెలియదు. మీకు బాలుడు కలుగునని నేను వారికి సమాధానము వ్రాసినాను. చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు బాలుడు పుట్టును. అనంతరం భార్య గర్భము దాల్చినప్పుడు బాలుడే కాదు భార్య కూడ మరణించునని వైద్యులు చెప్పిరి. బాలుడు ఇప్పుడు యున్న స్థితి వలన మీ భార్య ప్రాణానికే ముప్పు యున్నది. కనుక ఈ గర్భము వృధా చేయమని అనిరి. ఇది అసంభవం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు. నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము జరగదు. వారు ప్రతి వారం వచ్చి దుఆ కొరకు గుర్తు చేయించేవారు. ఈ విధముగా అల్లాహ్ తఆలా వారికి అందమైన, ఆరోగ్యకరమైన బాలున్ని ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో యున్నారు. నాకు గుర్తున్నంత వరకు వారికెలాంటి బాధ కలుగలేదు. వారి టెలిగ్రామ్ ఇక్కడికి ఇట్లు వచ్చెను. --- అనగా దేవుడు నాకు గంతులు వేయుచున్న బాలున్ని పుట్టించెను. నా హస్తము పైన బైఅత్ చేయాలని వారు కోరుచుండిరి. అందుకే ఆలస్యము చేసిరి.”

**(జమీమా మాసపత్రిక ఖాలిద్ రబ్వా 1988)**

**( 11 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz